ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.01.04.2025 సమయం.19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మత్స్య పరిశ్రమ అభివృద్ధి కోసం వేరే శాఖ ఏర్పాటు చేసి, నీలి విప్లవానికి దోహదం చేశామని ప్రభుత్వం ఈ రోజు లోక్ సభలో తెలియచేసింది.
2. వక్ఫ్ సవరణ బిల్లు - ఎవరి ఆస్తిని జప్తు చేయడానికి ప్రయత్నించడం లేదని, న్యాయం చేయడానికి ఉద్దేశించబడిందని - కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు.
3. భారత చిలీ దేశాల మధ్య ఈరోజు విపత్తు నిర్వహణ రంగంలో అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయి,
4. గుజరాత్ లోని బనస్ కంఠ జిల్లాలో ఒక తాపాసుల ఫ్యాక్టరీ లో జరిగిన అగ్ని ప్రమాదంలో 10 మంది మరణించారు.

--------------------------

**LS-FISHERMEN**: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని మత్స్య శాఖ పశుసంవర్ధక పాడి పరిశ్రమల శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ఈరోజు చెప్పారు. ఈ చర్యల వల్ల దేశంలో చేపల ఉత్పత్తి పెరిగిందని మత్స్యకారుల ఆదాయం మెరుగైందని ఆయన అన్నారు. లోక్ సభలో ఈరోజు మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై సావధాన తీర్మానానికి జవాబిస్తూ మంత్రి దేశం చేపల ఉత్పత్తిలో ఇప్పుడు ప్రపంచంలో రెండవ స్థానంలో నిలిచిందని

మత్స్యరంగం అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం వేరే శాఖను ఏర్పాటు చేసి దేశంలో నీలి విప్లవానికి దోహదం చేసిందని చెప్పారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని మత్స్యరంగం సమ్మిళిత అభివృద్ధి కోసం ఏర్పాటు చేశామని కేంద్ర ప్రభుత్వం దేశంలో మత్స్య రంగానికి సంబంధించిన మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు ఫిషరీస్ ఆక్వా కల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి నిధిని ఏర్పాటు చేసిందని రాజీవ్ రంజన్ సింగ్ తెలియజేశారు. చేపల ఉత్పత్తిలో ఎంతగానో పెరుగుదల సాధించిందని 2013-14 లో 95 లక్షల మెట్రిక్ నుంచి ఇప్పుడు 184 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకుందని మంత్రి తెలియజేశారు. అంతకుముందు చర్చలో పాల్గొన్న కాంగ్రెస్ ఎంపీ కెసి వేణుగోపాల్ మరొక ఎంపీ శశి థరూర్ మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రస్తావించారు. డీఎంకే సభ్యుడు టి ఆర్ బాలు, శ్రీలంక అధికారులు భారతీయ మత్స్యకారులను నిర్బంధించడం గురించి ప్రస్తావించారు.

**NSD**

-------------------------------

**JOSHI-WAQF:** వక్ఫ్ సవరణ బిల్లు - ఎవరి ఆస్తిని జప్తు చేయడానికి ప్రయత్నించడం లేదని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడుతూ మంత్రి... బిల్లుపై ప్రతిపక్షాలు - ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని ఆరోపించారు.

**---------- BYTE JOSHI ------------------**

కాంగ్రెస్ ఎంపీ ఉజ్వల్ రామన్ మాట్లాడుతూ.. బిల్లుపై విస్తృతమైన చర్చ జరగాలని, దానిని తొందరపడి ఆమోదించకూడదని అన్నారు.

**NSD**

--------------------------------

**EVE LS- ADJOURN**: వివిధ అంశాలపై ప్రతిపక్షాల గందరగోళం మధ్య లోక్ సభ ఈరోజు మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. జీరో అవర్లో సమాజ్వాది పార్టీ సభ్యులు రణ సంఘుపై చేసిన వ్యాఖ్యల అనంతరం సమాజ్వాది పార్టీ ఎంపీ రాంజీ నివాసం పై దాడి జరిగిన విషయాన్ని ప్రస్తావించి నిరసన ప్రదర్శన చేయగా కాంగ్రెస్ తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు ఎన్నికల ఫోటో గుర్తింపు కార్డు నంబర్లు డూప్లికేట్ లు చలామణిలో ఉండడం మొదలైన అంశాలను ప్రస్తావించారు. సభలో వారు అల్లకల్లోల పరిస్థితి సృష్టించగా స్పీకర్ OM BIRLA వారు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాలను తిరస్కరించారు. సభలో ప్లాకార్డుల ప్రదర్శన పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. నిరసన ప్రదర్శనలు చేస్తున్న సభ్యులు సభను పనిచేయనివ్వాలని ఆయన పదేపదే విజ్ఞప్తి చేసినప్పటికీ నినాదాలు కొనసాగడంతో స్పీకర్ సభను మధ్యాహ్నం వరకు వాయిదా వేశారు.

**NSD**

--------------------------------

**LS-COASTAL SHIPPING**: 2024 కోస్తా షిప్పింగ్ బిల్లును లోక్ సభ చర్చకు చేపట్టింది. కోస్తా నౌకాయానానికి సంబంధించిన నియంత్రణ, కోస్తా వాణిజ్యాన్ని పెంపొందించడం దేశీయ భాగస్వామ్యం పెంచడం పైన దృష్టి సారించి ఈ బిల్లు చట్టాలను సవరించాలని ప్రతిపాదించింది. భారత్ కు కోస్తా నౌకల సంఖ్యను పెంచడం జాతీయ భద్రత వాణిజ్య అవసరాలకు అవసరమైన నౌకలను దేశ పౌరులు యజమానులుగా రంగంలోకి దించడం మొదలైనవి బిల్లులో ప్రతిపాదించారు. ఈ బిల్లును సభలో ప్రవేశపెడుతూ రేవులు నౌకాయాను

జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ మనదేశంలో ఉన్న అతి పొడవైన వ్యూహాత్మక కోస్తా తీరాల్లో ఉన్న అవకాశాలను పూర్తిగా వాడుకోవాలని ప్రభుత్వం భావిస్తుందని 9 రాష్ట్రాలు నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మొత్తం 11,098 కిలోమీటర్ల మేరకు సముద్ర తీరం ఉందని చెప్పారు. ప్రస్తుతం రోడ్డు రైలు మార్గాలపై ఎంతగానో భారం పడుతుందని అంటూ వాటికి తక్కువ ఖర్చుతో కూడుకున్న విశ్వసనీయమైన స్థిరమైన ప్రత్యామ్నాయల కోసం ప్రభుత్వం చూస్తుందని అవసరమైన చట్టాలతో సముద్ర రంగానికి ఈ బిల్లు కొత్త ప్రోత్సాహం ఇస్తుందని మంత్రి చెప్పారు.

**NSD**

--------------------------------

**COAL PRODUCTION - FY24-25**: 2024 25 ఆర్థిక సంవత్సరానికి మనదేశంలో బొగ్గు రంగం 100 కోట్ల టన్నుల స్థూల ఉత్పత్తి మైలురాయిని అధిగమించింది. క్రితం ఏడాది 1000 47 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగింది. బొగ్గు మంత్రిత్వ శాఖ ఈరోజు ఈ విషయం ప్రకటిస్తూ అంతకు ముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే బొగ్గు రంగంలో నాలుగు పాయింట్ 99 శాతం మేరకు పెరుగుదల సాధించామని చెప్పారు. బొగ్గు రవాణా కూడా 1000 24 మిలియన్ మెట్రిక్ టన్లకు చేరుకుందని మంత్రిత్వ శాఖ తెలియజేసింది. గతంలో మునుపెన్నడూ లేని ఈ విజయం బొగ్గు ఉత్పత్తిని పెంచి రవాణాను మెరుగుపరిచేందుకు దేశ ఇంధన భద్రతకు తోడ్పడేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు ప్రతిఫలిస్తోందని బొగ్గు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది.

**NSD**

-------------------------------

**RS-AIRCRAFT**: విమాన వస్తువుల ప్రయోజన పరిరక్షణ బిల్లు 2025ను రాజ్యసభ ఈ రోజు ఆమోదించింది. మొబైల్ సామగ్రికి సంబంధించి అంతర్జాతీయ ప్రయోజనాల ఒప్పందానికి బిల్లు ద్వారా చట్టబద్ధత కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించిన నిబంధనలు అమలు చేసేందుకు ఈ చట్టం తోడ్పడుతుంది. పౌర విమానయాన డైరెక్టర్ జనరల్ ద్వారా విమానాల రిజిస్ట్రేషన్ డి రిజిస్ట్రేషన్ జరిపేందుకు ఒక ప్రాధికార సంస్థకు అధికారాలు అప్పగిస్తారు. బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు భారత్ మూడవ అతిపెద్ద దేశం పౌర విమానయాన మార్కెట్ అని చెప్పారు. గత పదేళ్ళలో విమానయాల రంగంలో గణనీయమైన ప్రగతి సాధించామని, 2014లో మొత్తం దేశీయ ప్రయాణికుల మార్కెట్ 60.7 మిలియన్ ఉండగా ఇది ప్రస్తుతం రెట్టింపై 161.3 మిలియన్ కి చేరుకుందని ఆయన చెప్పారు. అంతర్జాతీయ ప్రయాణికుల సంఖ్య కూడా 2014లో 43 మిలియన్ నుంచి 2024లో 66 మిలియన్ పైగా చేరుకుంది. దేశంలో విమానాల సంఖ్య కూడా పెరిగిందని పదేళ్ల క్రితం 3509 ఇప్పుడు 840 విమానాలు ఉన్నాయని ఆయన తెలియజేశారు. విమానయాన రంగంలో ప్రపంచంలో ఏ దేశం కూడా భారత మాదిరిగా ప్రగతి సాధించలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హవ్వాయి చెప్పల్ సే హవాయి జహాజ్ కా సఫర్ అనే నినాదంతో సామాన్య మానవులు కూడా విమాన ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారని ఆయన చెప్పారు.

**------------- బైట్ రామ్మోహస్ నాయుడు ------------**

**NSD**

--------------------------------

**FUR REV. DAY. CHILE PREZ VISIT**: భారత చిలిదేశాలు విప్పత్తు నిర్వహణ సాంస్కృతిక కార్యక్రమాల రంగంలో సహకారానికి సంబంధించి ఒప్పందాలపై ఈరోజు సంతకాలు చేశాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు మనదేశంలో పర్యటిస్తున్న చీలి అధ్యక్షుడు గేబ్రియల్ బోరిక్ ఫాంట్ తో చర్చలు జరిపి భారత చిలీ దేశాల మధ్య సహకారాన్ని సమీక్షించారూ. చిలి భారతదేశానికి లాటిన్ అమెరికాలో ముఖ్యమైన మిత్ర దేశమని వాణిజ్య భాగస్వామి అని అంటార్కిటికాకు ప్రవేశ ద్వారంగా చిలిని పరిగణిస్తున్నామని ఆయన చెప్పారు. ఈరోజు చర్చల్లో ఇద్దరు నాయకులు రానున్న దశాబ్ద కాలం పాటు సహకారాన్ని పెంచేందుకు వివిధ పథకాలను గుర్తించారని మోడీ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇరుపక్షాల్లో కూడా పరస్పర ప్రయోజనకరమైన సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై చర్చలు ప్రారంభించారని కూడా ప్రధానమంత్రి తెలియజేశారు. క్రిటికల్ ఖనిజాల రంగంలో భాగస్వామ్యాన్ని పటిష్టం చేస్తున్నారని వాల్యూ చైన్ మొదలైన ప్రక్రియలు కూడా మరింతగా పటిష్ట పరుస్తున్నారనీ మోడీ తెలియజేశారు. సాంస్కృతిక రంగాల్లో ఒప్పందం పట్ల హర్షం ప్రకటిస్తూ ఆయన చిలి ప్రజలు జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవడం, ఆయుర్వేదానికి సంప్రదాయ వైద్యానికి ఇస్తున్న ప్రాముఖ్యతను ఆయన ప్రశంశించారు. మనదేశంలో ఐదు రోజుల పాటు పర్యటించేందుకు చిలి అధ్యక్షుడు ఈరోజు న్యూఢిల్లీ చేరుకున్నారు. మంత్రులు పార్లమెంట్ సభ్యులు వ్యాపార సంఘాల ప్రతినిధులు చిలిలో ప్రముఖులతో కూడిన ప్రతినిధి బృందం ఆయన వెంట ఉంది.

**NSD**

-------------------------------

**GUJ-FIRE**: గుజరాత్ లోని బనస్ కంట జిల్లాలో డిస లో టపాసులు ఫ్యాక్టరీలో ఈరోజు జరిగిన అగ్నిప్రమాదంలో పదిమంది మరణించారు. ఫ్యాక్టరీలో పేలుడు జరగడంతో మంటలు చెలరేగాయని దీంతో భవంతి కూలిపోయి అనేకమంది కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నారని ప్రాథమిక నివేదికలు తెలియజేశాయి. అగ్నిమాపక దళాలు మంటలు ఆర్పి వేసినప్పటికీ శిథిలాల కింద చిక్కుకున్న వారిని తొలగించేందుకు సహాయ రక్షణ చర్యలు కొనసాగుతున్నాయని పోలీసు సూపరింటెండెంట్ తెలియచేశారు.

**NSD**

-------------------------------

**WAVES - CIC REGISTRATION:** ప్రపంచ దృశ్య శ్రవణ వినోద శిఖరాగ సదస్సు వేవ్స్ సదస్సులో క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా 85 వేల నమోదులు పూర్తి కావడంతో కొత్త మైలురాయిని అధిగమించారు. వారిలో 11 అంతర్జాతీయ అభ్యర్థులు కూడా తమ పేర్లు నమోదు చేసుకున్న వారు ఉన్నారని సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ తెలియజేసింది. 32 ఛాలెంజ్లోకి 750 మంది ఫైనలిస్ట్స్ ని ఎంపిక చేశామని వారు తమ ప్రతిభను, నైపుణ్యాలను ప్రదర్శించేందుకు అవకాశం ఇస్తామని మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**NSD**

-------------------------------

**LS-FISHERMEN**: Union Minister of Fisheries, Animal Husbandry, and Dairying Rajiv Ranjan Singh alias Lalan Singh today said, the government

has taken several measures for the welfare of farmers in the last ten years. He said these steps helped in the growth of the fish production in the country and improved fishermen's income. The Minister was replying to calling attention to hardship faced by the fishermen community in the Lok Sabha today. Mr Singh said, the country is ranked second in terms of fish production now. Highlighting the measures taken by the government for the growth of the fisheries sector, the Union Minister said, the Narendra Modi government has created the separate Department of Fisheries and worked to promote blue revolution in the country. He said, Pradhan Mantri Matsya Sampada Yojana was launched for the inclusive development of the fisheries sector. He added that the centre has created the Fisheries and Aquaculture Infrastructure Development Fund to boost the fisheries infrastructure in the country. The Minister informed the House that fish production has witnessed tremendous growth reaching to 184 lakh metric tonnes from over 95 lakh metric tonnes in 2013-14. Earlier initiating the discussion, Congress MP KC Venugopal pointed towards the low income of the fishermen community. Another party MP Shashi Tharoor said that fishermen in Kerala are continuously demanding for fishing harbours. TR Baalu of DMK raised the arrest of Indian fishermen by the Sri Lankan authorities. <><><>

**EVE LS- ADJOURN**: Lok Sabha was today adjourned till 2 PM following opposition protests on different issues. During Zero Hour, Samajwadi party members were trying to raise the issue of reported attack on the residence of Samajwadi Party MP Ramji Lal Suman following his remarks on Rana Sanga. Congress and TMC MPs were on their feet on the issue of duplicate Electoral Photo Identity Card (EPIC) numbers and other issues. They created noisy scenes in the House. Speaker Om Birla rejected the adjournment notices moved by the opposition members on various issues and objected to displaying placards in the House saying it is against the rule. He underlined that the House will run as per rules. Mr. Birla repeatedly urged the protesting members for order in the House. But they continued with sloganeering. As uproar prevailed, the Speaker adjourned the House till 2 PM.